ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 17.08.2025 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ కొద్ది సేపట్లో న్యూఢిల్లీలో 11 వేల కోట్ల రూపాయల విలువైన రెండు ప్రధాన జాతీయ రహదారి ప్రాజెక్టులను ప్రారంభిస్తారు.

2. జమ్మూ కశ్మీర్ లోని కథువా జిల్లాలో సంభవించిన మేఘ విస్ఫోటనం వల్ల నష్టపోయిన ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా హామి ఇచ్చారు.

3. వినియోగదారుల పిర్యాధుల పరిష్కారంలో దేశం గణనీయమైన పురోగతి సాధించిందని వినియోగదారుల వ్యవహారాలు, ఆహార ప్రజా పంపిణి మంత్రిత్వ శాఖ తెలియజేసింది.

4. తెలంగాణ, మధ్య మహారాష్ట్ర, కొంకణ్, గోవా రాష్ట్రాల్లో ఈరోజు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరిస్తూ రెడ్ అలర్ట్ జారీ చేసింది.

## PM - DELHI PROJECTS

ప్రధానమంత్రి నరేంద్రమోదీ కొద్ది సేపట్లో న్యూఢిల్లీలో సుమారు 11 వేల కోట్ల రూపాయల విలువైన రెండు ప్రధాన జాతీయ రహదారి ప్రాజెక్టులను ప్రారంభి స్తారు. వీటిలో ద్వారకా ఎక్స్ ప్రెస్ వే ఢిల్లీ విభాగం , అర్బన్ ఎక్స్ టెన్షన్ రోడ్- 2 ఉన్నాయి. ఈ సందర్భంగా జరిగే సభలో

మోదీ ప్రసంగిస్తారు. దేశ రాజధాని ప్రాంతం ( NCR)లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి గణనీయమైన ప్రోత్సాహాన్ని అందించడం ద్వారా పౌరులకు 'జీవన సౌలభ్యాన్ని ' పెంపొందించడానికి ప్రభుత్వం నిబద్ధత కలిగి ఉందని ప్రధానమంత్రి సామాజిక మాధ్యమ పోస్ట్ లో పునరుద్ఘాటించారు. ఢిల్లీ దాని పరిసర ప్రాంతాలలో అనుసంధానాన్ని గణనీయంగా మెరుగుపరచడం, ప్రయాణ సమయాన్ని తగ్గించడం , ట్రాఫిక్‌ను సులభతరం చేయడం ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశ్యం.

**NSD**

**BJP PARLIAMENTARY BOARD**

ఈరోజు న్యూఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో పార్టీ పార్లమెంటరీ బోర్డు సమావేశం జరుగుతుంది. ఈ సమావేశంలో ఉప రాష్ట్రపతి అభ్యర్థిపై చర్చలు జరిగే అవకాశం ఉందని పార్టీ వర్గాలు తెలిపాయి. ఈనెల 6న అధికార ఎన్డీఏ నాయకులు ఉప రాష్ట్రపతి ఎన్నికకు ఎన్డీఏ అభ్యర్థిని ఖరారు చేయడానికి ప్రధానమంత్రి నరేంద్రమో దీ, బిజెపి జాతీయ అధ్యక్షుడు జె పి నడ్డాలకు అధికారం ఇస్తూ ఏకగ్రీవంగా ఒక తీర్మానాన్ని ఆమోదించారు. లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీలో ఎన్డీఏకు మెజారిటీ ఉంది. ఉప రాష్ట్రపతి ఎన్నికకు నామినేషన్లు గురువారం వరకు దాఖలు చేయవచ్చు. వచ్చే నెల 9న ఎన్నికలు జరుగుతాయి. జగదీప్ ధన్కడ్ రాజీనామా కారణంగా ఎన్నిక తప్పనిసరి అయింది.

**NSD**

**KATHUA CLOUDBURST**

జమ్మూ కశ్మీర్ లోని కథువా జిల్లాలో సంభవించిన మేఘ విస్ఫోటనం (క్లౌడ్ బరస్ట్) కారణంగా నలుగురు మరణించగా, ఆరుగురు గాయపడ్డారు. శనివారం అర్ధరాత్రి రాజ్ బాగ్ లోని జోడ్ ఘాటి గ్రామంలో ఈ సంఘటన జరిగింది. దీంతో ఆ ప్రాంతాలకు రాకపోకలు నిలిచిపోయాయి. జమ్మూ కశ్మీర్ పోలీసులు, రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం అనేక ప్రయత్నాల అనంతరం ఆ ప్రాంతానికి చేరుకుని సహాయక చర్యలను అందిస్తున్నారు. ఇప్పటి వరకు 4 మృతదేహాలను

వెలికితీసినట్లు అధికారులు తెలిపారు. గాయపడిన వారిని ఆసుపత్రి తరలించి చికిత్స అందిస్తున్నారు.

**NSD**

**REV. AMIT SHAH - CLOUDBURST**

కథువా జిల్లాలో సంభవించిన మేఘ విస్ఫోటనం గురించి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ... లెఫ్ట్ నెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, జమ్మూ కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తో మాట్లాడారు. స్థానిక పరిపాలనా, NDRF బృందాలు సహాయక చర్యలను చేపడుతున్నాయని సామాజిక మాధ్యమ పోస్టులో అమిత్ షా వెల్లడించారు. జమ్మూ కశ్మీర్ ప్రజలకు ఈ పరిస్థితిలో ప్రభుత్వం నుండి మద్దతు ఉంటుందని ఆయన తెలిపారు.

**NSD**

**CONSUMER CASES**

వినియోగదారుల పిర్యాధుల పరిష్కారంలో దేశం గణనీయమైన పురోగతి సాధించింది. జాతీయ వినియోగదారుల వివాదాల పరిష్కారాల కమిషన్ NCDRC తో పాటు 10 రాష్ట్రాలు జులై లో 100 శాతానికి పైగా పరిష్కార రేటును నమోదు చేశాయి. ఈ కాలంలో నమోదైన కేసుల సంఖ్య కంటే పరిష్కరించబడిన కేసుల సంఖ్య అధికంగా ఉందని వినియోగదారుల వ్యవహారాలు, ఆహార ప్రజా పంపిణి మంత్రిత్వ శాఖ తెలియజేసింది. వినియోగదారుల వ్యవహారాల శాఖ గణాంకాల ప్రకారం ... NCDRC 122 శాతం డిస్పోజల్ రేటును సాధించగా, తమిళనాడు 277 శాతం, రాజస్థాన్ 214, తెలంగాణ 158, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ 150 శాతం, మేఘాలయ 140, కేరళ 122, పుదుచ్చేరి 111, చత్తీస్ గడ్ 108, ఉత్తరప్రదేశ్ 101 శాతం డిస్పోజల్ రేటును సాధించాయి.

**NSD**

## JAISHANKAR - KOREAN FM

విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ నిన్న న్యూఢిల్లీలో దక్షిణ కొరియా విదేశాంగ మంత్రి చో హ్యున్‌తో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు. వాణిజ్యం , ఉత్పాదక రంగం, సముద్రయానం, ప్రజల మధ్య సంబంధాలు వంటి రంగాలలో ద్వైపాక్షిక సహకారాన్ని పెంపొందించే లక్ష్యంతో ఈ చర్చలు జరిగినట్లు డాక్టర్ జైశంకర్ ఒక సామాజిక మాధ్యమ పోస్టులో తెలిపారు. కృత్రిమ మేధస్సు, సెమీకండక్టర్లు, క్లీన్ ఎనర్జీ , రక్షణ వంటి అభివృద్ధి చెందుతున్న రంగాలలో కొత్త అవకాశాలను కూడా అన్వేషించా మని జైశంకర్ చెప్పా రు. ఇండో-పసిఫిక్ ప్రాంతం , ప్రస్తుత ప్రపంచ పరిణామాలపై కూడా తాము అభిప్రాయాలు పంచుకున్నామని మంత్రి పేర్కొన్నారు.

**BYTE- DR S JAISHANKAR**

దక్షిణ కొరియా విదేశాంగ మంత్రి చో హ్యున్ మీడియాతో మాట్లాడుతూ .. ఉగ్రవాదం విషయంలో తమ దేశం చాలా కఠినంగా ఉందని అన్నారు. పహల్గామ్ ఉగ్రదాడి గురించి మాట్లాడుతూ... దక్షిణ కొరియా ఏ ఉగ్రవాద దాడినైనా గట్టిగా వ్యతిరేకిస్తుందని అన్నారు. తమ దేశం భారత ప్రభుత్వానికి, ప్రజలకు అండగా నిలుస్తుందని అన్నారు.

**BYTE : CHO HYUN**

**NSD**

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని Updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ airnews_hyd ని ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel కి సబ్ స్క్రైబ్ చేయండి.

**VIKRAM MISRI-VISIT-NEPAL**

భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ రెండు రోజుల అధికారిక పర్యటన నిమిత్తం ఈ ఉదయం ఖాట్మండ్ చేరుకున్నారు. ఆయన ఈరోజు సింగ్ దర్బార్ లో నేపాల్ ప్రధానమంత్రి కేపీ శర్మ ఓలీని కలిశారు. అనంతరం ఆయన నేపాల్ అధ్యక్షుడు రామచంద్ర పౌడల్ ను, నేపాలీ కాంగ్రెస్ అధ్యక్షుడు షేర్ బహదూర్ దేవ్ బా లను, సిపిఎన్ ఛైర్మన్ పుష్ప కమల్ దహాల్ ను,

విదేశాంగ మంత్రి అర్జు రాణా దేవ్ బా లతో సమావేశమవుతారు. నేపాల్ విదేశాంగ కార్యదర్శి అమృత్ బహదూర్ రాయ్ తో మిస్రీ ప్రతినిధి స్థాయి చర్చలు జరుపుతారు. అభివృద్ధి సహకారం, కనెక్ట్ విటి, ఇతర ద్వైపాక్షిక అంశాలను బలోపేతం చేయడం ఈ పర్యటన ముఖ్య ఉద్దేశ్యం. కాగా, సెప్టెంబర్ 16న నేపాల్ ప్రధానమంత్రి కేపీ శర్మ ఓలీ భారతదేశ పర్యటనకు వచ్చే అవకాశం ఉంది.

**NSD**

**REACTIONS-ALASKA SUMMIT**

అమెరికాలో జరిగిన అలాస్కా శిఖరాగ్ర సమావేశం అనంతరం బాల్టిక్, నార్డిక్ దేశాల ప్రభుత్వాధినేతలు ఉమ్మడి ప్రకటన విడుదల చేశారు. దీని ప్రకారం ఉక్రెయిన్ మాత్రమే తన భవిష్యత్తును నిర్ణయించుకోగలదని తెలిపారు. లత్వియా, డెన్మార్క్, ఎస్టోనియా, ఐస్ ల్యాండ్, లుథియానా, నార్వే, ఫిన్లాండ్, స్వీడన్ దేశాలకు చెందిన 8 మంది నేతలు జారీ చేసిన ఉమ్మడి ప్రకటనలో ఉక్రెయిన్ లేకుండా ఉక్రెయిన్ పై నిర్ణయాలు తీసుకోబడవు. యూరోప్ లేకుండా యూరప్ పై నిర్ణయాలు తీసుకోబడవని ప్రకటించారు. ఉక్రెయిన్ సాయుధ దళాలపై, ఇతర దేశాలతో ఉక్రెయిన్ సహకారంపై ఎటువంటి పరిమితులు విధించరాదని నాయకులు తెలిపారు. ఉక్రెయిన్ కు తమ దేశాలు నిరంతరం సైనిక మద్దతు ఇస్తున్నాయని కూడా ఆ దేశాల నేతలు తెలియజేశారు.

**NSD**

## IMD-WEATHER

తెలంగాణ, మధ్య మహారాష్ట్ర, కొంకణ్, గోవా రాష్ట్రాల్లో ఈరోజు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరిస్తూ రెడ్ అలర్ట్ జారీ చేసింది. కర్ణాటక, మధ్య ప్రదేశ్, గుజరాత్ లలో పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు, కేరళ, మాహే, కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాం లలో కూడా రాబోయే రెండు రోజుల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది.

కాగా, తెలంగాణలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఆదిలాబాద్, ఖమ్మం, మంచిర్యాల జిల్లాలోని అనేక చోట్ల లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. కుండపోత వర్షం కారణంగా రోడ్లపై నీరు నిలిచిపోవడంతో జనజీవనం స్తంభించింది. భారీ వర్షాల కారణంగా కోట్లాది రూపాయలు నష్టం వాటిల్లిందని, దెబ్బతిన్న రోడ్లను పునర్ నిర్మిస్తున్నామని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.

**NSD**

**DAY SQUASH-BEGA OPEN**

ఆస్ట్రేలియాలో జరుగుతున్న NSW స్క్వాష్ బెగా ఓపెన్ పోటీలలో ఈరోజు భారతదేశానికి చెందిన టాప్ సీడ్ అనహత్ సింగ్, ఈజిప్ట్ కు చెందిన రెండవ సీడ్ హబీబా హనీ చేతిలో ఓడిపోయారు. అనహత్ సింగ్ తన తొలి వరల్డ్ ఈవెంట్ ఫైనల్ ఆడి ప్రారంభం గేమ్ ను 11-9 తో కైవసం చేసుకోగా, తదుపరి 2 రౌండ్లలో హనీ 11-5, 11-8 పాయింట్ల తేడాతో అనహత్ ను ఓడించారు.

**NSD**

**BIHAR RAHUL YATRA**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, లోక్ సభ లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధి బీహార్ లోని ససారం నుండి ఓటు హక్కుల యాత్రను ఈరోజు ప్రారంభిస్తారు. బీహార్ లోని 25 జిల్లాల మీదుగా 16 రోజుల పాటు ఈ యాత్ర సాగుతుంది. ఈ సందర్భంగా సుమారు 13 వందల కిలో మీటర్ల వరకు రాహుల్ గాంధి యాత్ర సాగుతుందని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షుడు అఖిలేష్ ప్రసాద్ సింగ్ మీడియాకు తెలిపారు.

**NSD**

**GOYAL- ELECTRONICS EXPORT**

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో భారత్ - ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు 2024-25 ఇదే త్రైమాసికంతో పోలిస్తే 47 శాతానికి పైగా పెరిగాయని వాణిజ్య - పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ అన్నారు . ఇది మేక్ ఇన్ ఇండియా లో ఒక చెప్పుకోదగిన పరిణామమని అన్నారు.

**NSD**

**SHUKLA MP-I 17.08.2025**
**REV. PM DELHI PROJECTS**

Prime Minister Narendra Modi will inaugurate two major National Highway projects worth around 11 thousand crore rupees in New Delhi today. These projects include the Delhi section of the Dwarka Expressway and Urban Extension Road-II (UER-II). On the occasion, Prime Minister will also address the gathering. A report:

**V/C- SAKLEN AKHTAR (Hindi and English) in Dubbing**

***These projects have been developed as part of the government's comprehensive plan to decongest the national capital. The projects aimed to significantly improve connectivity, reduce travel time, and ease traffic in Delhi and its surrounding areas. The 10.1-kilometer-long Delhi section of the Dwarka Expressway has been developed at a cost of over 5 thousand 300 crore rupees. This section will provide multi-modal connectivity to Yashobhoomi, the DMRC Blue and Orange lines, the upcoming Bijwasan railway station, and the Dwarka cluster bus depot. The Alipur to Dichaon Kalan stretch of UER-II, along with new links to Bahadurgarh and Sonipat, is constructed at a cost of around 5,580 crore rupees. It will ease traffic on Delhi's Inner and Outer Ring Roads, as well as at busy points like Mukarba Chowk, Dhaula Kuan, and NH-9. In a social media post, Prime Minister reaffirmed the government's unwavering commitment to enhancing the ease of living for citizens by giving a significant boost to infrastructure development in the National Capital Region. Saklen Akhtar for Akashvani News, Delhi.***

**SAKLEN/0635**

**SHUKLA MP-I 18.08.2025**

**JAISHANKAR - KOREAN FM**

External Affairs Minister Dr S Jaishankar held a bilateral meeting with his South Korean counterpart, Cho Hyun, in New Delhi yesterday. In a social media post, Dr Jaishankar said that the two leaders engaged in productive discussions aimed at advancing bilateral cooperation in areas including trade, manufacturing, maritime, and people-to-people exchanges. He said, they also explored new opportunities in emerging sectors, including artificial intelligence, semiconductors, clean energy, and defence. The Minister noted that they also exchanged views on the Indo-Pacific region and current global developments. During the meeting, Dr Jaishankar also expressed appreciation for the deepening convergences and expanding engagement between the two countries as they mark the 10th anniversary of their Special Strategic Partnership.

**BYTE- DR S JAISHANKAR**

**https://www.youtube.com/watch?v=V9AWNUaRWTU**

South Korean Foreign Minister Cho Hyun said that his country is very stern and firm on the issue of terrorism. He was speaking to media in New Delhi. On the Pahalgam terror attack, Mr Hyun said, South Korea is strongly against any terrorist attack. He said, South Korea stand by the Indian government and the people of India.

**(BYTE : CHO HYUN)**

**https://x.com/ANI/status/1956693596544885061**

**CB/ANUPAM/SAKLEN/0435**

**SHUKLA MP-I 17.08.2025**

**BJP PARLIAMENTARY BOARD**

A meeting of BJP parliamentary board is expected to be held at the party headquarters in New Delhi today. All parliamentary board members of the party will attend the meeting. Party Sources said, discussions is likely to be held on the candidate for the Vice Presidential elections. On 6th of this month, leaders of the ruling National Democratic Alliance (NDA) had unanimously passed a resolution authorising Prime Minister Narendra Modi and BJP president Jagat Prakash Nadda to finalise the NDA's candidate for the Vice-Presidential election. The NDA enjoys a comfortable majority in

the electoral college, which includes members of the Lok Sabha and Rajya Sabha. Nominations for the Vice Presidential Election can be filed till Thursday. The election will be held on 9th of next month. The election has been necessitated due to the resignation of Jagdeep Dhakhar.
**CB/ANUPAM/0400**

**SHUKLA DP-II 17.08.2025**
**REACTIONS-ALASKA SUMMIT**

The heads of government of the Baltic and Nordic countries issued a joint statement after the Alaska Summit in US, stressing that only Ukraine can decide its own future. In a joint statement, the eight leaders of Latvia, Denmark, Estonia, Iceland, Lithuania, Norway, Finland, and Sweden declared, 'No decisions on Ukraine without Ukraine, and no decisions on Europe without Europe'. The statement further said, achieving a just and lasting peace requires a ceasefire. The leaders stressed that no limitations should be placed on Ukraine's armed forces or its cooperation with other countries. They also highlighted their countries' continuous military support for Ukraine. They highlighted their efforts to strengthen Europe's defences to deter Russia, stressing that they will "tighten sanctions and broader economic measures to squeeze Russia's war economy" as long as Moscow continues its attacks. Meanwhile, German Chancellor Friedrich Merz in an interview said, that it was "good news" that there were no territorial negotiations between Putin and Trump without Ukraine and the rest of Europe. He said, Europe will play a role in Trump's talks with Zelensky tomorrow.

<><>**SANYUKTA/NET/0921**

**SANJEEV :: HC DP-I 17.08.2025**
**KATHUA CLOUDBURST**

In Jammu and Kashmir, a cloudburst hit a remote village in Kathua district in Jammu division claiming four lives and injuring six others. The incident occurred in Jod Ghati village of Rajbagh during the intervening night of Saturday and Sunday, cutting off access to the area and damaging land and property. After strenuous efforts, a joint team of J&K Police and the State Disaster Response Force (SDRF) managed to reach the site and joined local volunteers in the rescue operation. Officials confirmed that four bodies have been recovered so far, while six injured persons were rescued and shifted to hospital. Meanwhile, landslides were also reported from

Bagard and Changda villages under Kathua police station, as well as Dilwan-Hutli in the Lakhanpur police station area, though no major damage has been reported there. Heavy rainfall has caused a sharp rise in water levels across the region, with the Ujh river flowing close to the danger mark. The district administration is monitoring the situation closely and has urged residents to stay away from water bodies for their safety. Union Minister Dr. Jitendra Singh spoke to SSP Kathua Shobhit Saxena after receiving information about a cloud burst in the Janglote area. 4 casualties reported. In addition, damage has occurred to Railway track, National Highway while Police Station Kathua has been affected. The civilian Administration, Military and Paramilitary have swung into action. Dr Singh said the situation is being continuously monitored.
**<><>N. Gulshan Raina, Jammu, MAIL, 0954 HRS**

**SANJEEV DP I 17.8.25**

**REV. AMIT SHAH - CLOUDBURST**

Union Home Minister Amit Shah spoke with the Lieutenant Governor Manoj Sinha and Chief Minister of Jammu and Kashmir Omar Abdullah, regarding the cloudburst in Kathua District. In a social media post, Mr Shah said relief and rescue operations are being carried out by the local administration and NDRF teams have also been rushed to the site. He assured every support from the government, saying it stands firmly behind the people of Jammu and Kashmir.

**<><>Suparna/1121 hrs**

**SANJEEV DP I 17.8.25**

**CONSUMER CASES**

In a significant achievement for consumer grievance redressal in the country, ten States along with the National Consumer Disputes Redressal Commission have recorded a disposal rate of over 100 percent in July. Consumer Affairs, Food and Public Distribution Ministry said in a statement that this indicates that the number of cases resolved exceeded the number of cases filed during this period. As per data from the Department of

Consumer Affairs, NCDRC achieved a disposal rate of 122 percent, while Tamil Nadu recorded 277 percent, Rajasthan 214 percent, Telangana 158 percent, and Himachal Pradesh and Uttarakhand recorded 150 percent each. Meghalaya achieved a disposal rate of 140 percent, Kerala 122 percent, Puducherry 111 percent, Chhattisgarh 108 percent and Uttar Pradesh 101 percent. Over two lakh users, including NRIs, have registered on the e-Jagriti platform since its launch. A total of 85 thousand 531 cases have been filed through it this year alone.

**<><>Suparna/1118 hrs**

**SANJEEV : SAPNA DP-II 17.08.2025**
**VIKRAM MISRI-VISIT-NEPAL**

Foreign Secretary of India Vikram Misri arrived in Kathmandu this morning on a two-day official visit at the invitation of his Nepali counterpart Amrit Bahadur Rai. Foreign Secretary Misri met Prime Minister KP Sharma Oli in Singhdurbar today. Later in the day he will meet President Ramchandra Paudel, Nepali Congress President Sher Bahadur Deuba, CPN (Maoist Centre) chair Pushpa Kamal Dahal, who is also leader of the main opposition in Parliament, and Foreign Minister Arzu Rana Deuba.

Mr Misri will hold delegation-level talks with Foreign Secretary Amrit Bahadur Rai. The discussion between two foreign secretaries is expected to be on connectivity, development cooperation and other bilateral matters.

Vikram Misri’s visit comes ahead of Nepal’s Prime Minister K P Sharma Oli’s expected visit to India on September 16 probably in the Buddhist spiritual land of Bodh Gaya in Bihar. Vikram Misri is visiting Nepal for the second visit since assuming office in July last year. He will be back to Delhi on Monday noon.

**<><>SWETA SINGH/KATHMANDU/MAIL/1155/HRS**

**SHUKLA MP-I 17.08.2025**
**IMD-WEATHER**

India Meteorological Department (IMD) has issued a red alert for heavy to very heavy rainfall at isolated places over Madhya Maharashtra, Konkan, Goa, and Telangana today. The IMD forecast extreme heavy rainfall conditions over some parts of Coastal Karnataka, South Interior Karnataka, West Madhya Pradesh, and Gujarat tomorrow. The weather agency has also predicted heavy to very heavy rainfall over Karnataka,

Telangana, Tamil Nadu, Kerala, Mahe, Coastal Andhra Pradesh, and Yanam during the next two days. According to the Met Department, Delhi-NCR is expected to witness light rainfall conditions during the next 2-3 days.

**SAKLEN/0720**

**SHUKLA :: AARTI MP-I 17.08.2025**
**TELANGANA - RAIN**

In Telangana, low-lying areas have been inundated at several places in Adilabad, Khammam and Mancherial districts yesterday due to incessant heavy rains that are lashing for the past few days. The downpour caused waterlogging on roads and inundation in low-lying areas at several places. Rivulets and other are on spate leading to disruption of road links between villages.

Officials estimate the loss at hundreds of crores as work to rebuild the roads is going on. State Roads and Buildings Minister K. Venkat Reddy reviewed the situation yesterday with senior engineers. He said damage has been reported at 454 spots, covering 629 km of the road network. Of these, 22 stretches were washed away, with traffic restored on four through temporary measures. Connectivity disruptions at 108 critical points have been partially resolved, with 71 locations already cleared. He asked engineers to conduct immediate inspections at culverts, causeways, and bridges, and to closely coordinate with the police, irrigation, revenue, electricity, and Panchayat Raj departments.

**<><>M. S. Lakshmi, Hyderabad, mail, 0646**

**SANJEEV :: DP-II 17.08.2025**

**DAY SQUASH-BEGA OPEN**

In Squash, top seeded Anahat Singh lost to the second seeded Habiba Hani of Egypt in the final of the NSW Squash Bega Open in Australia today. The 17-year-old Anahat, playing her maiden World Events final, clinched the opening game 11-9 but Hani bounced back to win the next two 11-5 and 11-8. The Egyptian led 10-4 in the fourth game when Anahat decided to retire from the match.

**UK BISWAS/SAKSHI/AGENCIES/1156 HRS**